


RNI No. TEL/TEL/2018/76342

# లోకంతీరు

LOKAMTEERU TELUGU DAILY సామాజిక, రాజకీయ దిన పత్రిక

ప్రచురణ : నిజామాబాద్ మంగళవారం 20-02-2024 ఎడిటర్ : బ్యాగల్ శ్రీనివాస్ సంపుటి : 06 సంచిక : 47 పేజీలు : 4 వెల : రూ 2-00

## కోటగిరిలో పేకాట రాయుల్ల అరెస్ట్

బాన్సువాడ/కోటగిరి లోకం తీరు:–కోటగిరి మండల కేంద్రం లో సోమ వారం సాయంత్రం పేకాట ఆడుతున్న వ్యక్తులు అరెస్ట్ అయ్యారు. విశ్వసనీ య సమాచారం మేరకు పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తుల ను కోటగిరి పోలిసులు అదుపులోకి తీసుకున్నా రు. వారి వద్ద నుండి రూ. 12,300 స్వాధీన పరచుకుని కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నామనీ ఎస్ఐ సందీప్ కుమార్ తెలిపారు.



బి ఆర్ ఎస్ హన్మకొండ జిల్లా కార్యాలయంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలో పాల్గొనీ నివాళి అర్పిస్తున్న ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీ ఆర్ ఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ , హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలు.

# సుందర పరివాహకంగా మూసీ

## మురుగునీరు తొలగించేలా శుద్ధిప్లాంట్ ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్





హైదరాబాద్,ఫిబ్రవరి19 : హైదరాబాద్ మహానగరంలో మూసీనది ప్రారంభమయ్యే ప్రాంతం నుంచి చివరి వరకు మూసీ నది పరీవాహక ప్రాంతాన్ని మొత్తం ఉపాధి, ఆర్థికాభివృద్ధి ప్రాంతంగా రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. బ్రిడ్జిలు, కమర్షియల్, షాపింగ్ కాంప్లెక్సులు, అమ్యూజ్‌మెంట్ పార్కులు, హాకర్ జోన్లు, పాత్ వేలను ప్రభుత్వ, ప్రైవేటు పార్ట్నర్ షిప్ విధానంలో నిర్మించే విధంగా సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. మూసీనదిలో కాలుష్యాన్ని తగ్గించి, మురుగు నీరు ప్రవహించకుండా అవసరమైన ప్రాంతాల్లో మురుగునీటి శుద్ధి ప్లాంట్లను ఏర్పాటు చేయాలని సూచించారు. మూసీలో శుద్ధి చేసిన నీరు ప్రవహించేందుకు చర్యలు చేపట్టడంతోపాటు తగు నీటి మట్టం ఉండేలా చెక్ డ్యాంలు నిర్మించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## మేడారంలో మీడియా పాయింట్ ను ప్రారంభించిన మంత్రులు

హైదరాబాద్ , మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు సోమవారం మేడారంలో పర్యటించారు. వనదేవతలను దర్శించుకున్న అనంతరం మంత్రులు.. మేడారం జాతరంలో రూ.10 లక్షల అంచనా వ్యయం ఏర్పాటు చేసిన మీడియా పాయింట్ ను ప్రారంభించారు. ఈ నెల 21 నుంచి 26 వరకు ఘనంగా జాతర నిర్వహిస్తున్నామని.. దాదాపు 2 కోట్ల మంది భక్తులు జాతరకు తరలి రానున్నారని మంత్రి చెప్పారు. ఈ క్రమంలో మేడారం జాతరకు వస్తున్న భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. గత ప్రభుత్వంలో 3వేల బస్సులు నడిపితే, ఈసారి 6వేల ఆర్టిసి బస్సులు జాతరకు నడుపుతున్నామని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం మంచి నీరు, టాయ్ లెట్ లు వేల సంఖ్యలో ఏర్పాటు చేశామని మంత్రి పొంగులేటి చెప్పారు.



## డిజిపిని మార్యాదపూర్వకంగా కల్సిన సిపి

సుబేదారిమేడారం సమ్మక్క – సారలమ్మ జాతర బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించెందుకు



మేడారం కు విచ్చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ అతిధి గృహానికి చేరుకున్న రాష్ట్ర పోలీస్ డి.జి.పి రవి గుప్తను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మార్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్చాలను అందజేశారు. అనంతరం డిజిపి సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.


## బుద్ధ భవన్ పునర్నిర్మాణానికి శంకుస్థాపన



హన్మకొండహన్మకొండ్ 8వ డివిజన్ లో బుద్ధ భవన్ పునర్నిర్మాణానికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరగని అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పోతుల శ్రీమాన్, బైరి లక్ష్మి, వేముల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ స్వామి చరణ్, తాడిశెట్టి విద్యాసాగర్, పార్టీ నాయకులు వీరగంటి రవీందర్. నలుబోల సతీష్, బి ఆర్ లెనిన్, గోకారపు శ్యాం, బాబా ఖాదర్ అలీ, దంద్రే రమేష్, డివిజన్ అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి,పాల్గొన్నారు గుత్తికొండ సురేందర్, మోహన్ విజయ్, రాము, రాకేశ్ లక్ష్మినారాయణ, అనిత మున్సిపల్ కార్పోరేషన్ ఎ.ఈ. డీ.ఈ.లు తదితరులు పాల్గొన్నారు.



# 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత.. కల్కి ధామ్‌కు ప్రధాని మోదీ శంకుస్థాపన



న్యూఢిల్లీ:'తాను నెరవేర్చేందుకే కొందరు మంచి పనులను తన కోసం వదిలి వెళ్లారని' ప్రధాని నరేంద్ర మోదీ యూపీ లో జరిగిన కల్కి ధామ్ శంకుస్థాపన కార్యక్రమంలో వ్యాఖ్యానించారు. ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్ పరిధిలోని ఐంచోడ కాంబోహ్‌లోని శ్రీ కల్కి ధామ్ ఆలయానికి ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కల్కి ధామ్‌కు శంకుస్థాపన చేయడం తనకు దక్కిన వరమని, ఈ ఆలయం భారతీయుల విశ్వాసానికి మరో కేంద్రంగా అవతరిస్తుందని అన్నారు. ఇక్కడి ప్రజల 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత కల్కి ధామ్‌కు శంకుస్థాపన చేసే అవకాశం తనకు లభించిందని మోదీ పేర్కొన్నారు. తన కోసమే కొందరు మంచి పనులు వదిలి వెళ్లారని, భవిష్యత్తులో ఏ మంచి పని మిగిలిపోయినా మహనీయులు, ప్రజల ఆశీస్సులతో వాటిని పూర్తి చేస్తామన్నారు. ఈ ఆలయంలో పది గర్భాలయాలు ఉంటాయని తెలిపారు. ఈరోజు ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి అని, ఈ రోజు మరింత పవిత్రమైనదని, ఈ కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా మారుతుందని అన్నారు. ఒకవైపు దేశంలోని యాత్రా స్థలాలను అభివృద్ధి చేస్తూనే, మరోవైపు నగరాల్లో అత్యాధునిక మౌలిక సదుపాయాలను కూడా కల్పిస్తున్నామని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. భారీ స్థాయిలో నిర్మితం కాబోతున్న ఈ కల్కిధామ్ ఎంతో ప్రత్యేకంగా నిలవనున్నదని, గర్భాలయంలో దశావతారాలు ఉంటాయన్నారు. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ నేడు భారతదేశ వారసత్వ సంపద ప్రపంచ వేదికపై గుర్తింపు పొందుతున్నదన్నారు.

# తెలంగాణ గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు




హైదరాబాద్: తెలంగాణ గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు అయింది. గత ప్రభుత్వం విడుదల చేసిన పాత నోటిఫికేషన్‌ను టీఎస్‌పీఎస్సీ సోమవారం రద్దు చేసింది. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ ఓ ప్రకటనలో పేర్కొంది. 2022లో 503 పోస్టులతో గత ప్రభుత్వం గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇక.. త్వరలో 563 పోస్టులతో కొత్త నోటిఫికేషన్ ఇచ్చే యోచనలో టీఎస్‌పీఎస్సీ ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల మరో 60 గ్రూప్-1 పోస్టులకు సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. గ్రూప్-1కు సంబంధించి పూర్తి వివరాలపై కమిషన్ విచారణ జరుపుతోంది. గత ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్-1 నోటిఫికేషన్‌ను ప్రజాప్రయోజనాల దృష్ట్యా రద్దు చేసినట్లు టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. పూర్తిస్థాయి విచారణ తర్వాత మళ్లీ నిర్ణయం తీసుకుంటామని కమిషన్ వెల్లడించింది. ఇక.. రెండేళ్ల కిందట తొలిసారి నిర్వహించిన గ్రూప్ 1 పరీక్ష పేపర్ లీక్ కావడంతో ఆ పరీక్షను రద్దు చేశారు. రెండోసారి నిర్వహించిన పరీక్షలో కొందరి బయోమెట్రిక్ హాజరు తీసుకోలేదని కేసు వేయడంతో హైకోర్టు గ్రూప్-1 పరీక్షను రద్దు చేసిన విషయం తెలిసిందే.

# ఢిల్లీ వెళ్లనున్న రేవంత్ రెడ్డి

హైదరాబాద్: టిపిసిసి ప్రెసిడెంట్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ఢిల్లీ వెళ్లనున్నారు. మధ్యాహ్నం బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో ఆయన ఢిల్లీకి వెళ్తారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులతో సమావేశం కానున్నారు. లోక్ సభ ఎన్నికలలో పార్టీ అభ్యర్థులు ఖరారుతో పాటు రాష్ట్రంలో కార్పొరేషన్ పదవుల భర్తీపై రేవంత్



హైకమాండ్‌తో చర్చలు జరుపనున్నారు. లోక్ సభ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల నుంచి కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే దరఖాస్తులు స్వీకరించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే 11 మంది మంత్రులకు శాఖలు కేటాయించగా మరో ఆరుగురికి శాఖలు కేటాయింపు చర్చలు జరిపే అవకాశం ఉంది. బిఆర్ఎస్ పార్టీ నుంచి ఎంపిగా పోటీ చేసేందుకు నేతల మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. సికింద్రాబాద్, మేడ్చల్, మెదక్, కరీంనగర్ ఎంపి స్థానాలలో బిఆర్ఎస్ పార్టీ నేతల మధ్య తీవ్రమైన పోటీ ఉందని ఆ పార్టీ ముఖ్య నేతలు వాపోతున్నారు.

# రేవంత్ రెడ్డి ఇంటికి చేరుకున్న 2008 డిఎస్‌సి అభ్యర్థులు

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటికి 2008 డిఎస్‌సి అభ్యర్థులు భారీగా చేరుకున్నారు. తమకు ఉద్యోగాలు ఇవ్వాలని సిఎంను అభ్యర్థులు కలిసి వినతిపత్రం ఇచ్చారు. 2008 డిఎస్‌సి నోటిఫికేషన్‌లో తమకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. హైకోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలని అభ్యర్థులు కోరుతున్నారు. 2008 డిఎస్‌సి అభ్యర్థులను ఆరు వారాల్లో భర్తీ చేయాలని గతంలో కోర్టు తీర్పు ఇచ్చింది. గత ప్రభుత్వం తమపై నిర్లక్ష్యంగా వ్యవహరించిందని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు.



# జాతర భక్తులకు మెరుగైన ఏర్పాట్లు

మేడారంసమ్మక్క సారలమ్మ జాతరకు ప్రభుత్వం రు.110 కోట్లు కేటాయించిందని సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మంత్రి హెలికాప్టర్ ద్వారా మేడారం సందర్శించారు. .మంత్రి సీతక్క సైతం పాల్గొన్నారు. ఈ సందర్భం? మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఉనప్పటికీ ప్రభుత్వం అధిక నిధులు విడుదల చేసిందన్నారు. భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించామని చెప్పారు. 6వేల ఆర్టీసి బస్సులు జాతరలో సేవలందిస్తున్నట్లు వెల్లడించారు. 4 వేలమంది పారిశుధ్య కార్మికులు విధులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. తన పర్యటనలో మంత్రి శ్రీనివాస్ రెడ్డి నిలువెత్తు బంగారంగా పిలిచే బెల్లం అమ్మవార్లకు మొక్కు చెల్లించారు.



# సంపాదకీయం

మంగళవారం 20-02-2024

## పెనం మీద నుంచి మళ్లీ పోయిలోకి...

సుప్రీంకోర్టు తీర్పు బీజేపీకి పెనం మీద నుంచి పోయిలో పడ్డట్టుగామారింది. '2017లో మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన దాంట్లో సీలింగ్ లేకుండాకార్పొరేట్ సంస్థల నుంచి ఎంతైనా విరాళం తీసుకోవచ్చనే బీజేపీ బిల్లు ఎంతమాత్రం సమర్థనీయం కాదు. అసలు డోనర్స్ ఎవరో తెలియకుండా విరాళాలు వద్దని..ఓటర్లకు చెప్పాలని .. ఎలక్టోరల్ బాండ్స్ ను ఎవరైనా తీసుకోవచ్చన్నదికరెక్ట్ కాదని సుప్రీంకోర్టు తెలిపింది. రాజకీయ పార్టీలకు నల్ల ధనంచేరకుండా అడ్డుకునేందుకు, పార్టీల ఆదాయ మార్గాల్లో పారదర్శకత కోసం ఈబాండ్లను ప్రభుత్వం తీసుకొచ్చింది. అయితే, ఇప్పుడు పూర్తి విరుద్ధంగా ఈబాండ్లు మారాయని విమర్శకులు అంటున్నారు. ఈ బాండ్ల చుట్టూ గోప్యత సంకెళ్లుఉన్నాయని వారు విమర్శిస్తున్నారు.అసలు ఈ బాండ్లు ఎవరు కొంటున్నారు?ఎవరికి వీటిని ఇస్తున్నారు? లాంటి వివరాలను ప్రజల ముందు ఉంచడం లేదు,అందుకే వీటిని రాజ్యాంగ విరుద్ధమైనవని విమర్శలు వస్తున్నాయని అసోసియేషన్ఫర్ డెమొక్రాటిక్ రిఫామ్స్ (ఏడీఆర్) విశ్లేషించింది. అదే సమయంలో ఇక్కడపూర్తిగా గోప్యత ఉందని అనుకోవడానికి వీల్లేదు. ప్రభుత్వ బ్యాంకుల దగ్గరఅటు బాండ్లు కొంటున్నవారు, ఇటు తీసుకుంటున్న వారు.. ఇద్దరి వివరాలూఉంటున్నాయి. అంటే ప్రభుత్వం కావాలంటే ఈ వివరాలను తమకు అనుకూలంగాఉపయోగించుకోవచ్చు. లేదా విరాళాలు ఇచ్చే వారిని ప్రభావితం కూడా చేయొచ్చుఅని కొందరు విమర్శకులు అభిప్రాయపడుతున్నారు.ఏప్రిల్ నుంచి తీసుకున్నవారందరి వివరాలు బయటపెట్టమని సూచించింది. ఇప్పుడు దీన్ని రద్దు చేయమనడంఎంత వరకూ కరెక్ట్ అనేదో తెలియదు.సుప్రీంకోర్టు నిర్ణయం వల్ల విరాళాలుఇచ్చిన వారు ఇప్పుడు బయటపడుతారు. వారి వ్యక్తిగత స్వేచ్ఛకు భంగంవాటిల్లుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.ఎలక్టోరల్ బాండ్ స్కీమ్ రాజ్యాంగవిరుద్ధమని, దానిని రద్దు చేస్తున్నట్లు సుప్రీంకోర్టు గురువారంప్రకటించింది.ఎలక్టోరల్ బాండ్ల సమాచారాన్ని గోప్యంగా ఉంచడం సమాచారహక్కును ఉల్లంఘించడమేనని సుప్రీంకోర్టు పేర్కొంది.2019 ఏప్రిల్ 12 నుంచిఇప్పటి వరకూ కొనుగోలు చేసిన ఎలక్టోరల్ బాండ్ల సమాచారాన్ని స్టేట్ బ్యాంక్ఆఫ్ ఇండియా ఎన్నికల కమిషన్‌కు అందించాలని సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్డీవై చంద్రచూడ్ ఆదేశాలు జారీ చేశారు.మూడు వారాల్లోగా ఈ సమాచారం ఎన్నికలకమిషన్‌కు అందజేయాల్సి ఉంటుంది. 2024 మార్చి 13లోగా ఈ సమాచారాన్ని తమవెబ్‌సైట్‌లో ప్రచురించాలని ఎన్నికల సంఘాన్ని సుప్రీం కోర్టుకోరింది.రాజకీయ పార్టీలు ఇంకా తీసుకోని, 15 రోజులలోపు చెల్లుబాటు ఉన్నఎలక్టోరల్ బాండ్లను తిరిగి కొనుగోలుదారులకు ఇచ్చేయాలని సుప్రీంకోర్టుపేర్కొంది.రాజకీయ పార్టీలు, సంస్థలకు వచ్చిన నిధుల గురించి బహిర్గతంచేయాల్సిన అవసరం లేదంటూ చేసిన సవరణలు రాజ్యాంగ విరుద్ధమని సుప్రీం కోర్టురాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవ తీర్పు వెలువరించింది. ఇది ఆర్టికల్ 19(1)(జీ)ప్రకారం ఓటర్ల సమాచార హక్కును ఉల్లంఘించినట్లేనని పేర్కొంది.పార్టీలుతమకు అందిన విరాళాల వివరాలను అందించాల్సిన అవసరం లేకుండా ఈ స్కీమ్‌లోచేసిన చట్ట సవరణలను సవాల్ చేస్తూ అసోసియేషన్ ఫర్ డెమొక్రాటిక్ రిఫామ్స్‌తోపాటు కాంగ్రెస్ పార్టీ నేత జయా ఠాకూర్,కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ఇండియా(మార్క్సిస్టు), మరికొందరు వేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు తీర్పుచెప్పింది.సుప్రీంకోర్టు తీర్పును ప్రముఖ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కొనియాడారు. ఈ నిర్ణయం ప్రజాస్వామ్య ప్రక్రియను బలోపేతం చేస్తుందనిప్రశాంత్ భూషణ్ అన్నారు.రైన బ్యాంకింగ్ మార్గాల రాజకీయ విరాళాల వల్లబ్లాక్ మనీ ప్రభావం ఉండదని కేంద్ర ప్రభుత్వం సమర్థించింది. అలాగే, దాతలపైరాజకీయ పార్టీలు ఎలాంటి ప్రతీకారం తీర్చుకోకుండా వారి వివరాలను గోప్యంగాఉంచడం కూడా అవసరమని ప్రభుత్వం వాదించింది.ప్రభుత్వ వాదనలపై రాజ్యాంగధర్మాసనం అనేక ప్రశ్నలను లేవనెత్తింది. 'సెలెక్టివ్ అనానిమిటీ'ఉద్దేశపూర్వకంగా వివరాలు గోప్యంగా ఉంచడాన్ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ,పార్టీలకు ఆర్థికంగా వెన్నుదున్నుగా నిలిచే ప్రక్రియను చట్టబద్ధంచేస్తున్నారా అని ప్రశ్నించింది. దాతల వివరాలు తెలుసుకోవడం అధికారపార్టీకే సాధ్యమని, విపక్ష పార్టీలు అలాంటి సమాచారాన్ని పొందలేవనిధర్మాసనం పేర్కొంది.అన్ని పార్టీలకు సమాన అవకాశాలు కల్పించలేనప్పుడు పథకంనిష్పాక్షికత, పారదర్శకత ప్రశ్నార్థకమవుతుందని ధర్మాసనంవ్యాఖ్యానించింది.అలాగే, కంపెనీలు తమ నికర లాభంలో గరిష్టంగా 7.5 శాతంమాత్రమే రాజకీయ పార్టీలకు విరాళాలుగా ఇవ్వాలనే షరతును తొలగించడంపై కూడాధర్మాసనం ప్రశ్నలు సంధించింది.రాజకీయ పార్టీల ఆదాయ మార్గాల్లో పారదర్శకతఅవసరమనే అంశంతో అందరూ ఏకీభవిస్తున్నారు. ఎన్నికలు నానాటికీ చాలాఖరీదైనవిగా మారుతున్నాయి. వీటికి చాలా వరకు ప్రైవేటు విరాళాలే ఆధారం.2019సార్వత్రిక ఎన్నికల ఖర్చు దాదాపు 7 బిలియన్ డాలర్లు (రూ.5,72,59కోట్లు)గా అంచనాలు ఉన్నాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల తర్వాత అంత మొత్తంలోఎన్నికల కోసం ఖర్చు చేస్తోంది ఇక్కడే.నానాటికీ ఇక్కడ ఓటు హక్కుపొందుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. 2019 ఎన్నికల్లో 90 కోట్ల మంది ఓటుహక్కు కోసం రిజిస్టర్ చేసుకున్నారు. 1952లో ఇది కేవలం 4 లక్షలు మాత్రమే.అంటే ఓటర్లకు చేరువయ్యేందుకు అభ్యర్థులు మరింత ఎక్కువ మొత్తాన్ని ఖర్చుపెట్టాల్సి ఉంటుంది.

# ఓటరు జాబితాలో తప్పిదాలకు ఆస్కారం ఉండకూడదు

### పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి
### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్








నిజామాబాద్, ఫిబ్రవరి 19(లోకంతీరు) : ఓటరు జాబితాలో ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా పకడ్బందీ పరిశీలన జరపాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సూచించారు. జాబితాలో మార్పులు - చేర్పులు, పేర్ల తొలగింపులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, రిటర్నింగ్ అధికారులతో సీ.ఈ.ఓ సమీక్ష జరిపారు. పెండింగ్ లో ఉన్న ఫారం-6, ఫారం -7, ఫారం-8 దరఖాస్తులను రోజువారీగా పరిశీలిస్తూ, వెంటదివెంట పరిష్కరించేలా పర్యవేక్షణ జరపాలని సూచించారు. వాటిని ఆన్లైన్ లో అప్ లోడ్ చేయించాలన్నారు. కొత్తగా నమోదైన ఓటర్లకు నిర్దిష్ట గడువులోపు గుర్తింపు కార్డులు చేరేలా క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని, ఈ-ఓటరు ఐ.డీని హెల్ప్ లైన్ యాప్ ద్వారా కూడా డౌన్ లోడ్ చేసుకోవచ్చుననే విషయాన్ని ఓటర్లకు తెలియజేస్తూ విస్తృత ప్రచారం నిర్వహించాలని సీఈఓ సూచించారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జాగ్రత్తగా గుర్తించాలని, వయో వృద్ధులు, సెక్స్ వర్కర్లు, దివ్యంగులైన ఓటర్లను గుర్తించేందుకు, వారు పోలింగ్ లో పాల్గొనేలా ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు వీలుగా క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వే జరిపించాలన్నారు. ముఖ్యంగా 18 - 19 సంవత్సరాల వయస్సు కలిగిన యువతీ,యువకులు తప్పనిసరిగా ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకునేలా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, అన్ని కళాశాలలలో స్పెషల్ క్యాంపైన్ చేపట్టాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను వేగవంతం చేయాలని, పోలింగ్, కౌంటింగ్ ఏర్పాట్లు, సిబ్బంది నియామకం, వారికి శిక్షణ తరగతులను నిర్వహించడం, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఎం.సి.ఎం.సి కమిటీ ఏర్పాటు, పోస్టల్ బ్యాలెట్ కోసం అవసరమైన బ్యాలెట్ పత్రాల ముద్రణ తదితర వాటిని చక్కబెట్టుకోవాలని సీ.ఈ.ఓ సూచించారు. ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లకు సంబంధించి చేపడుతున్న చర్యలకు సంబంధించి ఎప్పటికప్పుడు తమకు నివేదికలు పంపించాలన్నారు. అదేవిధంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలు, లోటుపాట్లకు అవకాశం లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా కృషి చేయాలన్నారు. వీ.సీ ముగిసిన అనంతరం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఈ.ఆర్.ఓలతో సమీక్ష జరిపారు. ఓటరు జాబితా పక్కాగా రూపొందేలా అన్ని స్థాయిలలో పకడ్బందీ పరిశీలన జరపాలని ఆదేశించారు. ముఖ్యంగా 18 - 19 సంవత్సరాల వారు ఏ ఒక్కరు కూడా తప్పిపోకుండా ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకునేలా చూడాలన్నారు. 2024 ఏప్రిల్ 01 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న వారి నుండి సైతం దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని గుర్తించే క్రమంలో అదనపు సిబ్బంది సైతం అందుబాటులో ఉండేలా (రిజర్వ్) చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా 10 శాతం మేర అదనంగా సెక్టోరల్ అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఓటరు జాబితాలో మార్పులు-చేర్పులు, తొలగింపులకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తుల పరిశీలనను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. మృతి చెందిన ఓటర్ల పేర్ల తొలగింపు విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపించి, మరణ ధ్రువీకరణ పత్రాలను పరిశీలించిన మీదటే ఓటరు జాబితా నుండి పేరు తొలగించాలని కలెక్టర్ సూచించార వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, జిల్లా ఎన్నికల నోడల్ అధికారి సురేష్ కుమార్, ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, రాజాగౌడ్, వినోద్ కుమార్, భుజంగరావు, సహాయ ఈ.ఆర్.ఓలు, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలోకి కమల్ నాథ్....



భోపాల్, ఫిబ్రవరి 19, (న్యూస్ పల్స్) పార్లమెంటు ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీకి కోలుకోలేని షాక్ తగిలింది.ఇప్పటికే నితీష్ కుమార్ బిజెపితో జట్టు కట్టడం.. మహారాష్ట్ర మాజీముఖ్యమంత్రి అశోక్ చవాన్ కమలం పార్టీలో చేరడం.. వంటి పరిణామాలనుచవిచూస్తున్న హస్తం పార్టీకి తాజాగా మరో ఉపద్రవం వచ్చి పడింది.మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కమల్ నాథ్ కుమారుడు నకుల్ నాథ్ త్వరలోబిజెపిలో చేరే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు ఆయన తన సామాజికమాధ్యమ వేదిక అయిన ట్విట్టర్ ఎక్స్ లో బయో లో కాంగ్రెస్ పార్టీ పేరుతొలగించారు. ఆయన బిజెపిలో చేరబోతున్నారు అనే ఊహాగానాలు వ్యక్తమైననేపథ్యంలో ట్విట్టర్ ఎక్స్ బయో లో కాంగ్రెస్ పార్టీ పేరు తొలగించడంవిశేషం. ఈ నేపథ్యంలోనే నకుల్ నాథ్ ఢిల్లీ వెళ్లారు.కమల్ నాథ్ మధ్యప్రదేశ్ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడిగా పనిచేశారు. యూపీఏ హయాంలో కేంద్ర మంత్రిగా కూడా పనిచేశారు. నకుల్ మాత్రమేకాకుండా అతడి తండ్రి కమల్ నాథ్ కూడా బిజెపిలో చేరే అవకాశాలు ఉన్నట్టుతెలుస్తోంది. దీనిపై కమల్ నాథ్ భిన్నంగా స్పందిస్తున్నారు. "ఇదంతా ఎందుకురెచ్చిపోతున్నారు. ఒకవేళ నేను పార్టీ మారేది ఏదైనా ఉంటే మీ అందరికీతెలియజేస్తాను. అప్పటిదాకా కొంచెం సమయమనం పాటించండి." అంటూ పార్టీమార్పుపై తనను ప్రశ్నించిన విలేకరులను ఉద్దేశించి కమల్ నాథ్ ఈ వ్యాఖ్యలుచేశారు.కమల్ నాథ్ కుమారుడు నకుల్ నాథ్ మధ్యప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తరఫునుంచి పార్ల మెంట్ సభ్యుడిగా కొనసాగుతున్నారు. కమల్ నాథ్ గతఏడాది డిసెంబర్ వరకు కాంగ్రెస్ పార్టీ మధ్యప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగాపని చేశారు.ప్రస్తుతం ఆయన స్థానంలో జితు పట్వారీ కొనసాగుతున్నారు.ప్రస్తుతం కమల్ నాథ్ వయసు 78 సంవత్సరాలు. మధ్యప్రదేశ్లో గత డిసెంబర్ లోజరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమికి కమల్ నాథ్ బాధ్యత వహించారు.తన పదవికి రాజీనామా చేశారు. ఆయన స్థానంలో జితూ పట్వారీ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు..కమల్ నాథ్, నకుల్ నాథ్ ఇద్దరుకలిసిఢిల్లీ చేరుకున్నారు. త్వరలో వారు బిజెపి అగ్రనేతలతో సమావేశం అయ్యేఅవకాశం ఉందని తెలుస్తోంది. సుమారు పది నుంచి 11 మంది ఎమ్మెల్యేలు కూడాకమల్ నాథ్ తో బిజెపిలో చేరే అవకాశం ఉంది.. అంతేకాదు కమల్ నాథ్ చింద్వారాపర్యటన అకస్మాత్తుగా రద్దు చేసుకొని ఢిల్లీ వెళ్లడం విశేషం. కమల్ నాథ్ బిజెపిలో చేరకముందే ఆ పార్టీ అధికార ప్రతినిధి నరేంద్ర సలుజా సామాజికమాధ్యమాలలో విభిన్నంగా స్పందించారు. కమల్ నాథ్, నకుల్ నాథ్ ఫొటోలు పోస్ట్ చేసి " జై శ్రీరామ్" అంటూ ట్వీట్ చేశారు. అయోధ్యలో రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠకు రావాలని ఆహ్వానం పంపిస్తే కాంగ్రెస్ పార్టీ తిరస్కరించిందని..అందువల్లే కాంగ్రెస్ పార్టీకి చెందిన చాలామంది నాయకులు బిజెపిలోచేరుతున్నారని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వీడి శర్మ పేర్కొన్నారు. ఆయనఈ వ్యాఖ్యలు చేసిన అనంతరం కమల్ నాథ్, నకుల్ నాథ్ బిజెపిలో చేరబోతున్నారనేవార్తలు వినిపించడం విశేషం. కమల్ నాథ్, నకుల్ నాథ్ బిజెపిలో చేరుతారా అనేప్రశ్నకు " రాముడిని కాంగ్రెస్ పార్టీ బహిష్కరించింది. అది తెలుసుకున్నకొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు బయటికి వస్తున్నారు. వారికోసం మేము మాతలుపులు తెరిచి ఉంచాం. భారతదేశం తన హృదయంలో రాముడిని కలిగి ఉందని" వీడీశర్మ విలేకరులతో పేర్కొన్నారు.మరో వైపు కమల్ నాథ్, ఆయన కుమారుడు బిజెపిలోచేరుతున్నారనే వార్తలను మధ్యప్రదేశ్ కాంగ్రెస్ నేత దిగ్విజయ్ సింగ్కొట్టి పారేశారు. " నిన్న రాత్రి నేను కమల్ నాథ్ తో మాట్లాడాను. ఆయనచింద్వారా లో ఉన్నారు. నెహ్రూజీ గాంధీ కుటుంబంతో ఆయన రాజకీయ జీవితాన్నిప్రారంభించారు. ఆయనకు సోనియా గాంధీతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. అలాంటివ్యక్తి కాంగ్రెస్ పార్టీని విడిచిపెడతారని మీరు ఎలా ఆశిస్తున్నారని"దిగ్విజయ్ సింగ్ అన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు పొడుస్తుందా

హైదరాబాద్, ఫిబ్రవరి 19, (న్యూస్ పల్స్)రాజకీయాలంటేనే అవసరాలు.. అవసరాల ఆధారంగానే రాజకీయాలు నడుస్తాయి. రాజకీయపార్టీలు సేవ చేసే మఠాలు కాదు కాబట్టి.. వారి ప్రయోజనాలకు అనుగుణంగానేఅడుగులు వేస్తాయి. ఇందులో ఏ రాజకీయ పార్టీ కూడా సుద్ధ పూస కాదు. అధికారంకోసం పొత్తు పెట్టుకుంటాయి. అదే అధికారం కోసం పొత్తును తెంచుకుంటాయి.విలువలు, వంకాయలు అని వెతకాల్సిన పనిలేదు.. అయితే ఇప్పుడు తెలంగాణరాజకీయాల్లో ఒక ఆసక్తికరమైన రాజకీయ పొత్తు చర్చల్లో ఉంది. అది ముడిపడుతుందా? విడిపోతుందా? అనేది పక్కన పెడితే ప్రస్తుతానికైతే ఆసక్తికరమైనచర్చకు దారితీస్తోంది.త్వరలో జరిగే పార్లమెంటు ఎన్నికల్లో భారత రాష్ట్రసమితి, భారతీయ జనతా పార్టీ కలిసి పోటీ చేస్తాయా? రెండు పార్టీల ఉమ్మడిశత్రువు కాంగ్రెస్ పార్టీని ఎదుర్కోవాలంటే కలయిక తప్పదా? రాజకీయంగావైరుధ్యాలు ఉన్నప్పటికీ..ఈ ఎన్నికల్లో వాటిని పక్కన పెట్టాలనేనిర్ణయా నికి వచ్చారా? అంటే దీనికి అవును అనే సమాధానాలు ఢిల్లీ వర్గాలనుంచి వస్తున్నాయి. ఈ పార్లమెంటు ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి, భారతీయజనతా పార్టీ కలిసి పోతాయని రెండు రోజులుగా విస్తృతంగా ప్రచారంజరుగుతోంది. అయితే ఈ ప్రచారంపై అటు కారు, ఇటు కమలం పార్టీ నాయకులుస్పందించలేదు. కానీ బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ బరస్ట్అయ్యారు. " భారత రాష్ట్ర సమితితో మెడకాయ మీద తలకాయ ఉన్న వాడెవడైనా పొత్తుపెట్టుకోడు" అని కీలక వ్యాఖ్యలు చేశారు. అయితే ఆయన చేసిన వ్యాఖ్యలు కిషన్రెడ్డి పై ఉన్న అసంతృప్తి వల్లే అని ప్రచారం కూడా జరిగింది. మరోవైపు భారతరాష్ట్ర సమితిని ఎట్టి పరిస్థితుల్లో ఎన్డీఏలో తెచ్చుకోబోమని స్వయంగాప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెప్పారని బండి సంజయ్ అంటున్నారు. అయితే బండిసంజయ్ మాటలు విన్న చాలా మంది తేలిగ్గా తీసుకుంటున్నారు. ఎందుకంటేరాజకీయాలలో ఎప్పటి మాటలు అప్పుడే ఉంటాయి. బండి సంజయ్ భారత రాష్ట్ర సమితితో గురించి




మాట్లాడినప్పుడు మాజీ మంత్రి మల్లారెడ్డి మరోరకంగావ్యాఖ్యానించారు. బండి సంజయ్ వల్ల అయ్యేది, పోయేది ఏదీ లేదన్నారు.ఎటువంటి పొత్తులు లేకపోయినా మల్కాజ్ గిరి పార్లమెంటు స్థానం నుంచి తనకుమారుడు పోటీ చేస్తాడని మల్లారెడ్డి ప్రకటించారు.అంటే మల్లారెడ్డిబిజెపితో పొత్తును ఏమాత్రం ఖండించలేదు. పైగా పై స్థాయిలో చర్చలుజరుగుతున్నాయి అనే సంకేతాలు ఇచ్చారు. భారత రాష్ట్ర సమితి అధిష్టానం నుంచిఎటువంటి సంకేతం లేకుండా మల్లారెడ్డి అలాంటి మాటలు మాట్లాడారనుకోవడానికిలేదు. మరోవైపు బిజెపితో పొత్తు పెట్టుకుంటే ఎలా ఉంటుంది అనే విషయాన్నిభారత రాష్ట్ర సమితి నాయకులను కేసీఆర్ అడిగి తెలుసుకున్నట్టు ప్రచారంజరుగుతోంది. మరో వైపు ఢిల్లీ స్థాయిలో పొత్తులకు సంబంధించి " ఎన్నికల్లోనూ బిజెపి అధికారంలోకి వస్తుందని సంకేతాలువినిపిస్తున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఇవే చివరి ఎన్నికలుకావడంతో ఉన్న 400కు మించి పార్లమెంటు స్థానాలు గెలుచుకోవాలని ఆయనభావిస్తున్నారు. ఇందిరా గాంధీ హయాంలో తప్ప ఇంతవరకు మనదేశంలో ఏ రాజకీయపార్టీకి ఆ స్థాయిలో పార్లమెంటు స్థానాలు రాలేదు. ఈ ఘనతపై దృష్టిసారించిన నరేంద్ర మోడీ కాంగ్రెస్ మినహా దేశంలోని అన్ని ప్రతిపక్షపార్టీలను ఎన్డీఏలో చేర్చుకోవాలని భావిస్తున్నట్టు సమాచారం.

# డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ డైరీ ఆవిష్కరించిన కలెక్టర్



నిజామాబాద్, ఫిబ్రవరి 19(లోకంతీరు) : తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ రూపొందించిన 2024 డైరీని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఆవిష్కరించారు. డైరీని ఆసక్తిగా పరిశీలించిన కలెక్టర్, అందులో పొందుపర్చిన అంశాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయనిఅన్నారు.ఈ కార్యక్రమంలోఅదనపుకలెక్టర్ కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, జిల్లా ఎన్నికల నోడల్ అధికారి సురేష్ కుమార్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిణి కృష్ణవేణి, ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, రాజాగౌడ్, వినోద్ కుమార్, భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డు సాధించిన నారాయణ విద్యార్థిని శ్రీనిధి అభినందించిన కలెక్టర్, డిఇఓ

నిజామాబాద్, ఫిబ్రవరి 19( లోకంతీరు ) : చిన్న వయసులో ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డు సాధించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ అన్నారు. నిజామాబాద్ నగరానికి చెందిన నారాయణ పాఠశాల విద్యార్థిని శ్రీనిధిని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, డీఈవో దుర్గాప్రసాద్ అభినందించారు. ఈ మేరకు శనివారం జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్లో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ లు విద్యార్థిని శ్రీనిధి ని అభినందించి ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డు ను వారి చేతుల మీదుగా అందజేశారు. సుభాష్ నగర్ లోని నారాయణ పాఠశాలకు చెందిన శ్రీనిధి పిపి-1 విద్యార్థిని, పిన్న వయసులోనే 28 భారతీయ రాష్ట్రాల రాజధానులు, 9 జాతీయ చిహ్నాలు, ఐదు జ్ఞానేంద్రియాలు, గాయత్రి మంత్రం, గణితంలో రెండో ఎక్కాలను చదవడం ద్వారా ఇండియా బుక్ ఆఫ్ రికార్డు సాధించింది. చిన్న వయసులో ఇలాంటి రికార్డ్స్ సాధించినందుకు విద్యార్థిని శ్రీ నిధి మేధాశక్తిని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, డీఈఓ దుర్గ ప్రసాద్ అభినందించారు. మునుముందు ఇలాంటి రికార్డులు సొంతం చేసుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాలల తెలంగాణ జి ఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం శివాజీ పాటిల్, ప్రిన్సిపల్ జోష్న, విద్యార్థిని తల్లిదండ్రులు వెంకటేష్, సుష్మ రాణి తోపాటు పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థిని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ.





బాన్సువాడ/కోటగిరి లోకం తీరు:-చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా కోటగిరి మండల కేంద్రంలో ఒక పండుగ వాతావరణంలాగా శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ ను నిర్వహించారు.సోమవారం కోటగిరి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యం లో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని అంగరంగ వైభవంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ. యువకులు చత్రపతి శివాజీ మహారాజ్ జీవిత చరిత్రను తెలుసుకొని ఆయన అడుగు జాడల్లో నడిచి హిందుత్వ రక్షణ కోసం ముందుండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు,యువకులు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ గ్రహీతకు దళిత నాయకుల ఆత్మీయ సత్కారం

<u>నాగయ్యకు డాక్టరేట్ ప్రదానం చేసిన మెక్సికో యూనివర్శిటీ.</u>

<u>అంబేద్కర్ భావజాల వ్యాప్తికి ఆయనకు అరుదైన గౌరవం.</u>



బాన్సువాడ/కోటగిరి లోకం తీరు:-సమాజంలో నిరుపేద పిల్లలకు చదువ ప్రమీద అవగాహన కల్పించడం,దళిత పిల్లలకు చదువు యొక్క ప్రాముఖ్యతను తెలిపి వారిని ప్రోత్సహించడం,గ్రామ గ్రామానా భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రాయ్ భావజాలలను విశృత పరచడం,వారి వ్విగ్రహాల ఏర్పాటుకు స్వచ్చందంగా ముందు వరుసలో ఉన్న గొప్ప సంఘసంస్కర్త పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగయ్యకు అమెరికాలోని తలాసా,మెక్సికో యూనివర్సిటీ వారు డాక్టరేట్ ప్రదానం చేశారు.బాన్సువాడ నియోజక వర్గం పోతంగల్ మండలం లోని కొడ్చర్ల గ్రామానికి చెందిన నాగయ్యకు పలు కులసంఘుల ప్రతినిధులు నుండి అరుదైన ఆత్మీయ సత్కారం అందుతోంది. ఇటీవల ఈ అవార్డును ఆయన నిజామాబాద్ నగరంలోనీ రాయల్ ప్యాలెస్ నందు సంభదిత యూనివర్సిటీ సభ్యులు డాక్టరేట్ పట్టాను అందజేయడంపై ఉమ్మడి కోటగిరి మండల ప్రజానీకం హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా సోమవారం పోతంగల్ మండలం లోని చెకపోస్ట్ వద్ద డాక్టరేట్ నాగయ్యకు శాలువాతో సత్కరించి ఆత్మీయ అభినందనలు తెలియజేశారు.ఈ ఆత్మీయ సన్మనంలో ఉమ్మడి కోటగిరి మండల మాల మహానాడు అధ్యక్షులు మిర్జాపూర్ సాయన్న, ఎం.ఆర్.పి.ఎస్ బాన్సువాడ నియోజక వర్గ నాయకులు పి.లాలయ్య, అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు పి.సైదయ్య, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు బ్యాగరి రాములు, నాయకులు పాల గంగారం,వాగ్మరే రాము,జంగం సాయిలు,హంగర్గ ఫారం బాబూ,తదితరులు ఉన్నారు.

## ట్రెమిస్ కళాశాలను సందర్శించిన కాంగ్రెస్ నేతలు.

బాన్సువాడ/కోటగిరి లోకం తీరు:-కోటగిరి మండల కేంద్రంలోని మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను మండల కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా కళాశాలలోని విద్యార్థుల యొక్క ఎడ్యుకేషన్ కి సంభందించిన వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ ముబీన్ హైమద్ కి వారు అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా కళాశాలలోని విద్యార్థులకు అందుతున్న భోజన సౌకర్యాలు అలాగే కళాశాల పరిశుభ్రత లను వారు పరిశీలించారు. విద్యార్థులకు అనువుగా కళాశాలలో గదులు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నామ ని ముబీన్ హైమద్ మైనారిటీ నాయకులను తెలియజేశారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు టేమ్రిస్ చీఫ్ సెక్రటరీ ఆయేషా ఖానం కి ఫోన్లో సంభాషించి కళాశాల పరిస్థితుల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ కార్యదర్శి వహీద్,మైనార్టీ నాయకులు అయ్యుబ్ హైమద్,యాహియా ఖాన్, జుబెర్ ఖాన్,షేక్ లాయక్, సయ్యద్ హైమద్, తదితరులు పాల్గొన్నారు.



# జంతువుల పాలిట దేవుడు

**అందరూ మనుషులను ప్రేమిస్తే...ఈ వ్యక్తి మాత్రం తన వృత్తినే దైవంగా భావించి జంతువుల పాలిట జంతు ప్రేమికుడే కాకుండా జంతువుల పట్ల దేవుడిగా మారాడు ఆ వైద్యుడు....**







నిజామాబాద్ ఫిబ్రవరి 19(లోకంతీరు): నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ కేంద్రములో ఉన్న ఏరియా వెటర్నరీ హాస్పిటల్ లో సహాయ సంచాలకులుగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ జియావుద్దీన్ . తన వృత్తి పట్ల ఉన్న ప్రేమతో జంతు ప్రేమికుల మన్ననలు పొందుతూన్నారు. ఆయన ప్రాంతంలో ఉన్న ఏ జీవికి కష్టాలు వచ్చిన వెంటనే స్పందిస్తూ..రైతులకు,జంతు ప్రేమికులకు , ఆ ప్రాంత ప్రజలకు దేవుడిగా మారాడు. ఏమైనా పశువులకు, జంతువులకు సమస్య వచ్చిందంటే గుర్తుకొచ్చేది అక్కడ ఉన్నటువంటి సహాయ సంచాలకులు జియాయోద్దీన్ గారే.. నాలుగు సంవత్సరాలుగా సేవలందిస్తూ అనేక మంది రైతులకు దేవుడిగా మారాడు. గత నాలుగు సంవత్సరాల గా అక్కడ జంతు జాతికి ఉన్నటువంటి సమస్యలను వెనువెంటనే పరిష్కరించేందుకు కృషి చేశారు. అంతేకాకుండా తగు సూచనలు సలహాలు, అవగాహన సదస్సులను నిర్వహిస్తూ ప్రజలందరినీ చైతన్యపరిచారు. ముఖ్యంగా పశువులకు వచ్చే గాలికుంటు వ్యాధి గురించి అందరూ రైతులకు అవగాహన కలిగించి వాటికి తగిన చికిత్స నిర్వహించి జంతువులను బాగు చేసుకున్నారు. అలాగే నట్టల మందులు,వివిధ రకాల వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచుతూ సమస్యలు వచ్చిన వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు. ఆర్మూర్ చుట్టుప్రక్కల ఉన్నటువంటి పివిసి సెంటర్లో (ప్రైమరీ వెటర్నరి సెంటర్ల )లో సమస్యలు పరిష్కారం కాకపోతే ఆర్మూర్ లో ఉన్నటువంటి ఆస్పత్రికి తరలివస్తున్నారు. ఆర్మూర్ చుట్టుపక్కల ఉన్నటువంటి పెర్కిట్,సుబ్రియల్,పిప్రి పివిసిలోసమస్యలుపరిష్కారంకాకుంటే ఆర్మూర్ చేరుకుని వైద్యం చేయించుకుంటున్నారు జంతు ప్రేమికులు. ముఖ్యంగా కుక్కలకు టీకాలు వాటికి సంబంధించినటువంటి అన్ని రకాల సమస్యలు పరిష్కారం కోసం ఆయన కృషి చేస్తున్నారు. అదేవిధంగా పశువులకు ,గేదెలకు ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరిస్తూ రైతులకు సూచనలు ఇస్తున్నారు. తగినంత సిబ్బంది లేకపోయినా ఉన్న దాంట్లో సర్దుబాటు చేసుకుంటూ జంతువులకు ఎటువంటి కష్టము రాకుండా చూసుకుంటున్నారు. అంతే కాకుండా సమస్యల పైన అవగాహనతో పాటు జంతువుల యొక్క జంతు ప్రేమికుల యొక్క ఫీడ్ బ్యాక్ తీసుకొని వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు .ఎమర్జెన్సీ సమయంలో డోర్ సర్వీస్ కూడా ఈయన ఇస్తున్నారంటే ఆయనకా జంతువుల పైన ఎంత ప్రేమ ఉందో ఇట్టే అర్థం అవుతుంది.

**పరిపాలన విభాగంలో... తనకు తానే సాటి.....** తన విధుల్లో ఎటువంటి నిర్లక్ష్యం చేయకుండా కార్యాలయంలో ఫీడ్బ్యాక్ రిజిస్టర్ , డోర్ రిజిస్టర్ ,డైరీ ఫామ్ రిజిస్టర్ ,సెంట్రల్ స్టాక్ రిజిస్టర్, డాగ్స్ వ్యాక్సిన్ రిజిస్టర్ , పశువుల వ్యాక్సిన్ , పౌల్ట్రీ వ్యాక్సిన్ రిజిస్టర్ తో పాటు రెగ్యులర్ హెచ్ ఎస్ బి క్యూ రిజిస్టర్, ఎఫ్ ఏం ఓ వ్యాక్సిన్ రిజిస్టర్ , ఎల్ ఎస్ డి తదితర రకాలు రిజిస్టర్లు మెయింటైన్ చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.నాలుగు సంవత్సరాల క్రితం ఒకే డైరీ ఫామ్ ఉంటే ప్రస్తుతం 13 డైరీ పామ్ లో ఇతని ఏరియా లో ఉన్నాయంటే..ఇతనికి తన వృత్తిని ఎంత ప్రేమిస్తున్నారో ఇట్టే అర్థం అవుతుంది..ఈ హాస్పిటల్ లో ప్రస్తుతం సహాయ సంచాలకులు కలుపుకుని ముగ్గురు మాత్రమే స్టాఫ్ ఉన్నారు..మరింత స్టాఫ్ పెంచితే రైతులు,జంతు ప్రేమికులు కోరుతున్నారు.

# నిజామాబాద్ పార్లమెంట్ బరిలో.... తెలంగాణ మేధావుల సంఘం చైర్మన్ ....డాక్టర్ కేశవులు పోటి !



నిజామాబాద్, ఫిబ్రవరి 18 ( లోకంతీరు ) : ప్రస్తుతం దేశ రాజకీయాల్లో పొలిటికల్ ట్రేడ్ మారిపోతుంది. ఇంతవరకు రాజకీయాలతో ఏ మాత్రం టచ్ లేని డాక్టర్లు, మేధావులు, ఎన్నారైలు ఒక్కసారిగా డైరెక్ట్ గా ఎన్నికల బరిలోకి దూకడానికి ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు, గతంలో తటస్తులకు కొన్ని పార్టీలు ఎన్నికల వేళ అవకాశాలిచ్చి గెలిపించుకున్న సందర్భాలు ఉన్నాయి, మళ్లీ అదే ట్రెండు కొనసాగబోతున్నట్లు పరిస్థితి చూస్తే అర్థమవుతుంది, మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో పలు పార్టీల నుంచి 12 మందికి పైగా డాక్టర్లు ఎమ్మెల్యేలుగా గెలుపొందడంతో చాలా మంది డాక్టర్లు రాజకీయ అరంగేట్రం చెయడానికి ఉత్సాహము చూపుతున్నారు. ఆ కోవకు చెందిన ప్రముఖుల్లో ప్రస్తుతం తెలంగాణ మేధావుల సంఘం చైర్మన్ గా ఉన్న డాక్టర్.బి. కేశవులు సైతం నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గం నుంచి జాతీయ పార్టీ అభ్యర్థి లేదా ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేయడానికి ప్రయత్నాలు తీవ్రంగా చేస్తున్నట్లు తెలిసింది.సామాజిక సేవల్లో ముందంజ....డాక్టర్ బి కేశవులు వైద్య వృత్తినీ ఉస్మానియా మెడికల్ కాలేజీ నుంచి ఎండీ పట్టాను పొంది నిజామాబాద్ కేంద్రంగా డాక్టర్.కేశవులు హాస్పిటల్ పేరున సేవలు అందిస్తున్నారు. డాక్టర్ కేశవులు వద్దకి ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్ , మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల ప్రజలు తండోప తండాలుగా వస్తారు. తెలంగాణలో సీనియర్ మానసిక వైద్య నిపుణులుగా తెలంగాణ మలి దశ ఉద్యమ కాలము నుంచి ఆత్మహత్య నిరోధక కమిటీ కన్వీనర్, అన్నా హాజారే అవినీతి వ్యతిరేక ఉద్యమం కమిటీ కన్వీనర్,బాబా రాందేవ్ సత్యాగ్రహ కమిటీ కన్వీనర్ గా భారీ ఎత్తున ఉద్యమాలు చేసిన డాక్టర్ కేశవులు ప్రస్తుతము తెలంగాణ మేధావుల సంఘం మరియు జాతీయ మత్తు పదార్థాల సంస్థ చైర్మన్ గా పని చేస్తున్నారు, మద్యం, మత్తుపదార్థాల సేవనం వల్ల జరుగుతున్న అనారోగ సమస్యలు, డ్రగ్స్ పేరిట జరుగుతున్న దోపిడీ, డ్రగ్స్ వల్ల చెడిపోతున్న యువత గురించి అవగాహన కోసం పత్రికలలో పలు కథనాలు కూడా రాశారు, రాజకీయ నాయకులు, ప్రభుత్వ అవినీతిపై ఎక్కువగా ఫోకస్ చేస్తూ చేస్తున్నారు, గతంలో కాళేశ్వరం ప్రాజెక్టుల అవినీతిపై పలు పత్రికలలో కథనాలు కూడ వ్రాశారు, గత ప్రభుత్వ పెద్దల నుంచి బెదిరింపులు వచ్చినప్పటికీ భయపడకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీ లేని పోరాటం కూడా చేస్తున్నారు, కార్పొరేట్ హాస్పిటల్స్, కార్పొరేట్ వైద్యము, కార్పొరేట్ మాఫియా గురించి సోషల్ మీడియాలో ప్రజలకు అవగాహన కూడా కల్పించారు. పేరొందిన డాక్టర్ కేశవులును రాజకీయాల్లోకి తీసుకురావడానికి గత అసెంబ్లీ ఎన్నికల సమయం లో పలు పార్టీలు ప్రయత్నించాయి. అప్పుడు ఎవ్వరికి చిక్కకుండా తటస్థంగా ఉండిపోయారు.మెజారిటీ ఓటర్లు పద్మశాలిలే కావడం ...ముఖ్యంగా ఉమ్మడి కరీంనగర్ నిజామాబాద్ జిల్లాలలో బిసి వర్గాలు ఎక్కువగా ఉండడం అందులో పద్మశాలి ఓటర్లు భారీగా ఉండడం తెలిసిందే, అంతే కాకుండా జిల్లాలో డాక్టర్ కేశవులు అంటే తెలియని వారు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. అందరికీ సుపరిచితులైన కామన్ మ్యాన్ డాక్టర్ గా పేరు తెచ్చుకొని సాదా సీదాగా జీవనం సాగిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా దగ్గరి కుల బంధువులు. స్నేహితులు, పరిచయాలు భారీగా ఉండటమే కాకుండా నిజాయితీ పరుడైన వైద్యునిగా ప్రజల్లో ముఖ్యంగా యూత్ లో భారీ క్రేజీ ఉండటం అతనికి కలిసి వచ్చే అంశంగా విమర్శకులు సైతం అభిప్రాయపడుతున్నారు. దేశం కొరకు, సామాజిక న్యాయం కొరకు. కుటుంబ పాలనకు వ్యతిరేకంగా, సాధారణ మానవుడు సైతం పార్లమెంటులో కూర్చునే అవకాశం పొందాలనే తపనతో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశించిన సమానత్వము ,సామాజిక న్యాయం, వారసత్వ రాజకీయాలకు ముగింపు పలుకాలనే ఎజెండాతో రాజకీయాల్లో అడుగు పెట్టడానికి సిద్ధమవుతున్నట్లు తెలిసింది..

# చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి



కామారెడ్డి జిల్లా రామారెడ్డి (ఫిబ్రవరి 19 ) లోకం తీరు మహారాష్ట్రలోని పూణే జిల్లాలోని జున్నార్ పట్టణం దగ్గర శివనేరి కోటలో షాహాజీ, జిజియాబాయి దంపతులకు జన్మించాడు.వీరు మహారాష్ట్రలోని వ్యవసాయం చేసుకునే భోస్లే కులానికి చందినవారు. శివాజీ తల్లి జిజియాబాయి యాదవ క్షత్రియ వంశమునకు చెందిన ఆడపడుచు.శివాజీకి ముందు పుట్టిన అందరూ మృతి చెందగా ఆమె పూజించే దేవత అయిన శివై పార్వతి పేరు శివాజీకు పెట్టింది.చత్రపతి శివాజీ బిరుదుజూన్ 6, 1674న రాయఘడ్ కోటలో వేద పఠనాల మధ్య,శివాజీని,క్షత్రియరాజులందరికీ అధిపతిగా కీర్తిస్తూ 'ఛత్రపతి ' అని బిరుదును ప్రదానం చేసారు. కొన్నాళ్ళకు 50,000 బలగంతో దక్షిణ రాష్ట్రాల దండయాత్రచేసి వెల్లూరు, గింగీలను సొంతం చేసుకున్నాడు. 27 ఏళ్ళపాటు యుద్ధాలలో గడిపి హిందూ రాజులకు ఆదర్శంగా నిలిచి సువిశాల మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పిన ఛత్రపతి శివాజీ.శివాజీ పెద్దకొడుకయిన శంభాజీ తర్వాత రాజ్యాన్ని చేపట్టి మొఘలులను సమర్థవంతంగా ఎదుర్కొని పరిపాలించాడు.పరిపాలన విధానంయుద్ధతంత్రాలలో మాత్రమే కాకుండా పరిపాలనా విధానంలో కూడా శివాజీ భారతదేశ రాజులలో అగ్రగణ్యుడు. మంత్రిమండలి, విదేశాంగ విధానం, పటిష్ఠమయిన గూఢచారి వ్యవస్థ ఏర్పాటు చేసాడు. ప్రజలకోసమే ప్రభువు అన్న సూత్రం పాటించి, వ్యక్తిగత విలాసాలకు ఎటువంటి వ్యయం చేయక ప్రజల సంక్షేమం కోసమే పాటు పడ్డాడు.శివాజీ వ్యక్తిత్వంసుదీర్ఘ యుద్ధ కాలంలో లెక్కలేనన్ని యుద్ధాలు చేసినా ఎన్నడూ పవిత్రస్థలాలను ధ్వంసం చేయలేదు. యుద్ధంలో ఓడిపోయిన శత్రువుల రాజ్యంలో ఉన్న యుద్ధం చేయలేనివారికి, స్త్రీలకు, పసివారికి సహాయం చేసాడు.ఒకసారి శివాజీ సైనికాధికారి ఒక చిన్న ముస్లిం రాజును ఓడించి అతడి అందమయిన కోడలును తీసుకొచ్చి శివాజీ ముందు ప్రవేశపెట్టాడు. శివాజీ ఆమెతో "నా తల్లి కూడా మీ అంత అందమయినది అయిఉంటే నేను కూడా అందంగా ఉండేవాడిని" అంటూ ఆమెను తల్లిలా గౌరవించి కానుకలతో ఆమె రాజ్యానికి పంపించాడు. శివాజీ లౌకిక పాలకుడు. శివాజీ అన్ని మతాలకు అనుకూలంగా ఉండి, అన్ని మతాల ప్రజలను బాగా చూసుకునేవాడు. ముస్లింలకు వ్యతిరేకంగా అనేక తిరుగుబాట్లు చేసినప్పటికీ ఆయన పాలనలో ముస్లింలు తగిన విదంగా గౌరవించబడ్డారు.అనేక మసీద్ లు నిర్మించిన హిందూ పాలకుడు.నిస్వార్థంగా ప్రజలకు సేవచేయడం, తాను చేస్తున్న పనిపట్ల అంకితభావం, మచ్చలేని వ్యక్తిత్వం ఆయన అనుచరులకు, ప్రజలకు ఆదర్శంగా నిలిచాయి. భారతదేశాన్ని ఎందరో రాజులో ఏలినప్పటికీ ఈ లక్షణాలే శివాజీని గొప్పరాజుగా చేసాయి.చత్రపతి శివాజీ సైన్యంమరాఠా సామ్రాజ్యం ముగిసేవరకు శివాజీ ఏర్పాటు చేసిన సైనిక వ్యవస్థ నిలిచి ఉండేది.పటిష్ఠమయిన నౌకా దళాన్ని, ఆశ్వికదళాన్ని ఏర్పాటు చేసాడు. ఎనిమిది నెలలు పంటలు పండించే రైతులు కూడా నాలుగు నెలలు యుద్ధ నైపుణ్యాలను నేర్చుకోవడం శివాజీ విధానాలను అద్దం పడుతుంది. కేవలం సైనికులే కాక సంఘంలోని అన్ని వర్గాలవారు కోటను పరిరక్షించేవారు. మరణించే నాటికి శత్రువులందరూ వెనుకాడే విధంగా లక్ష సైన్యాన్ని తయారు చేసిన సమర్థుడు శివాజీ.చత్రపతి కోటలుమరణించేనాటికి 300 కోటలు శివాజీ ఆధీనంలో ఉండేవి. కొండలపైన ఉన్నత సాంకేతిక విలువలతో దుర్భేధ్యమయిన కోటలను నిర్మింపచేయడంలో శివాజీ ప్రపంచ ఖ్యాతి పొందాడు. నాసిక్ నుండి మద్రాసు దగ్గర ఉన్న జింగీ వరకు 1200 కిలోమీటర్ల మధ్య ఈ 300 కోటలునిర్మించబడ్డాయి.మతసామరస్యం,శివాజీ భవానిదేవి భక్తుడు. శివాజీ తన సామ్రాజ్యంలోని అన్ని మతాలను సమానంగా చూసేవాడు. కేవలం గుళ్ళు మాత్రమే కాకుండా ఎన్నో మసీదులు కట్టించాడు. శివాజీ సైన్యంలో మూడొంతులు ముస్లిములు. ఎందరో ముస్లిములు ఉన్నత పదవులు నిర్వహించారు. హైదర్ ఆలీ ఆయుధాల విభాగానికి, ఇబ్రహీం ఖాన్ నావికాదళానికి, సిద్ది ఇబ్రహీం మందుగుండు విభాగానికి అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించారు. శివాజీకి సర్వ సైన్యాధ్యక్షులు దౌలత్ ఖాన్, సిద్ధిక్ అనే ఇద్దరు ముస్లింలు! శివాజీ అంగ రక్షకులలో అతిముఖ్యుడూ, అగ్రా నుంచి శివాజీ తప్పించుకోటానికి సహాయపడిన వ్యక్తి మదానీ మెహ్తర్ కూడా ముస్లిమే!శివాజీ చివరి ఘట్టంయుద్ధతంత్రాలలో మాత్రమే కాకుండా పరిపాలనా విధానంలో కూడా శివాజీ భారతదేశ రాజులలో అగ్రగణ్యుడు. మంత్రిమండలి, విదేశాంగ విధానం, పటిష్ఠమయిన గూఢచారి వ్యవస్థ ఏర్పాటు చేసాడు. ప్రజలకోసమే ప్రభువు అన్న సూత్రం పాటించి, వ్యక్తిగత విలాసాలకు ఎటువంటి వ్యయం చేయక ప్రజల సంక్షేమం కోసమే పాటు పడ్డాడు. అని చరిత్ర చెబుతున్న సారాంశం.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు






నిజామాబాద్, ఫిబ్రవరి 19 (లోకంతీరు): ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమం ఎంతో ప్రాధాన్యతతో కూడుకుని ఉన్నందున దరఖాస్తుల పరిష్కారానికి అంకితభావంతో కృషి చేయాలని హితవు పలికారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 88 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు ఆదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, డీపీఓ చక్రవర్తి తరుణ్ కుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ప్రజావాణి అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ వెంటదివెంట పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ప్రజావాణి వినతులపై తీసుకున్న చర్యల గురించి ఫిర్యాదుదారులకు తప్పనిసరిగా సమాచారం తెలియజేస్తూ, ప్రజావాణి సైట్ లో పూర్తి వివరాలు అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సినిమా తీరు

## ఒక కథ.. రెండు భాగాలు.. ఇది టాలీవుడ్ నయా ట్రెండ్..!

ప్రాంతీయ సినిమాగా ఉన్న తెలుగు సినిమాను ప్రపంచ స్థాయి సినిమాలతో పోటీ పడేలా చేసిన దర్శకుడు రాజమౌళి. బాహుబలితో ఆయన చేసిన అద్భుతాలు అన్నీ ఇన్ని కావు. ఒక కథను రెండు భాగాలుగా చెప్పొచ్చు. రెండు పార్టులుగా రిలీజ్ చేసేయొచ్చు అని చేసి చూపించాడు. బాహుబలి సినిమా ఇండియన్ సినిమా హిస్టరీలోనే ప్రత్యేకమైన సినిమాగా నిలిచింది. ఆ సినిమా చూపించిన బాటలోనే ఒక కథను రెండు ముక్కలుగా చేసి చెబుతున్నారు.బాహుబలి తర్వాత కన్నడలో కె.జి.ఎఫ్ అదే తరహాలో వచ్చి సక్సెస్ అందుకుంది. అయితే తెలుగులో ఆ పంథా కొనసాగించాడు సుకుమార్. పుష్ప 1 తో సూపర్




హిట్ అందుకోగా పుష్ప కథను కూడా రెండు భాగాలుగా చెప్పే ప్రయత్నం చేస్తున్నాడు. పుష్ప 2 మీద భారీ హైప్ ఏర్పడింది. తప్పకుండా పుష్ప 2 కూడా ప్రేక్షకుల అంచనాలకు తగినట్టుగానే ఉంటుందని చెప్పొచ్చు.పుష్ప తర్వాత మరోసారి ప్రభాస్ రెండు భాగాలతో ఒక సినిమా కథను చెబుతున్నాడు. సలార్ 1 గా ఈమధ్యనే వచ్చిన ప్రభాస్ సలార్ 2 గా ఆ కథను కొనసాగింపు చేస్తున్నాడు. కె.జి.ఎఫ్ డైరెక్ట్ చేసిన ప్రశాంత్ నీల్ సలార్ సినిమాను డైరెక్ట్ చేశాడు. ఇక ఈమధ్యనే వచ్చిన రవితేజ ఈగల్ సినిమా కూడా ఇదే తరహా ఫాలో అయ్యింది. కార్తీక్ ఘట్టమనేని డైరెక్షన్ లో తెరకెక్కిన ఈగల్ సినిమా పార్ట్ 2 కూడా రాబోతుంది. ఈగల్ సినిమా రెండు భాగాలుగా వస్తుందని సినిమా రిలీజ్ అయ్యే వరకు సీక్రెట్ గా ఉంచారు. ఇదే బాటలో ప్రభాస్ మరో సినిమా కల్కి కూడా రెండు భాగాలుగా వస్తుంది. కల్కి పార్ట్ 1 కల్కి 2898 ఒఆగా రాబోతుంది. ప్రభాస్, అల్లు అర్జున్, రవితేజ తర్వాత ఎన్.టి.ఆర్ కూడా దేవరతో రెండు భాగాలుగా వస్తున్నాడు. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న దేవర సినిమా ముందు ఒక ప్రాజెక్ట్ గా చేయాలని అనుకున్నా క్యారెక్టరైజేషన్ బాగా వస్తుండటం వల్ల రెండు భాగాలుగా తీస్తున్నారు. దేవర పార్ట్ 1 అక్టోబర్ 10న వస్తుంది. వీటితో పాటుగా రాజమౌళి మహేష్ కాంబోలో వస్తున్న సినిమా కూడా రెండు భాగాలుగా వస్తుందని తెలుస్తుంది. రాజమౌళితో మహేష్ ఫస్ట్ టైం కలిసి చేస్తున్న సినిమాగా ఈ ప్రాజెక్ట్ పై భారీ అంచనాలు ఉన్నాయి. ఫారెస్ట్ అడ్వెంచర్ బ్యాక్ డ్రాప్ తో వస్తున్న ఈ సినిమా కథను కూడా రెండు భాగాలుగా చెప్పబోతున్నారని తెలుస్తుంది. ఒశ్రీబనీ ఖీవజీట – బంగారాన్ని మించిన బ్యూటీ ఆమె సొంతం! తెలుగులో పాన్ ఇండియా లెవెల్ లో రిలీజ్ ప్లాన్ చేసిన సినిమాల్లో సెట్స్ మీద ఉన్న ఆరు సినిమాలు కూడా రెండు భాగాలుగా కథను చెబుతున్నారు. తప్పకుండా ఈ సినిమాలు నేషనల్ లెవెల్ లో బీభత్సం సృష్టిస్తాయని చెప్పొచ్చు. టాలీవుడ్ లో కొనసాగుతున్న ఈ నయా ట్రెండ్ ఎన్నాళ్లు ఉంటుందో తెలియదు కానీ ఒక కథ రెండు భాగాలుగా చేస్తున్న ఈ స్టార్ హీరోల ప్రయత్నాలు సూపర్ అనిపించుకుంటున్నాయి.


## సీత - రామరాజు మళ్లీ కలువనున్నారా?

టాలీవుడ్ జక్కన్న రాజమౌళి దర్శకత్వంలో వచ్చి సెన్సేషనల్ విజయాన్ని సొంతం చేసుకున్న ఆర్ఆర్ఆర్ సినిమా లో రామరాజు పాత్రలో రామ్ చరణ్ నటించగా, కొమురం భీమ్ పాత్రలో ఎన్టీఆర్ నటించాడు. ఈ సినిమాలో రామ్ చరణ్ కి జోడీగా బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ నటించడం జరిగింది.చరణ్ మరియు ఆలియా కాంబోలో ఉన్న సన్నివేశాలు కొన్నే అయినా కూడా అవి అన్ని భాషల ప్రేక్షకులను అలరించారు. అందుకే ఇద్దరి కాంబోలో మళ్లీ సినిమా వస్తే బాగుంటుందని అంతా భావిస్తున్నారు. అందరి కోరికను బుచ్చిబాబు నెరవేర్చే అవకాశాలు ఉన్నాయి అంటూ వార్తలు వస్తున్నాయి. మొన్నటి వరకు ఈ సినిమాలో జాన్వీ కపూర్ ను హీరోయిన్ గా నటింపజేసేందుకు చర్చలు జరుగుతున్నాయి అంటూ వార్తలు వచ్చాయి. ఇప్పుడు సినిమాలోని కీలకమైన గెస్ట్ రోల్ కి గాను బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ను నటింపజేయాలని బుచ్చి బాబు భావిస్తున్నాడు అంటూ సమాచారం అందుతోంది. రామ్ చరణ్ సినిమాలో ఆలియా భట్ గెస్ట్ రోల్ లో నటించేందుకు ఓకే చెప్పే అవకాశాలు లేకపోలేదు.




ఇద్దరి మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. మంచి మిత్రులుగా కూడా ఇద్దరు పలు సందర్భాల్లో కలిసి కనిపించిన విషయం తెల్సిందే. ఒశ్రీబనీ ఖీవజీట – బంగారాన్ని మించిన బ్యూటీ ఆమె సొంతం! బుచ్చిబాబు మెయిన్ హీరోయిన్ గా జాన్వీ కపూర్ ను నటింపజేస్తే ఆ కీలక పాత్రలో ఆలియా భట్ నటిస్తే కచ్చితంగా చరణ్ మరియు బుచ్చిబాబు కాంబో మూవీకి ఆకాశమే హద్దు అన్నట్లుగా అంచనాలు ఉండే అవకాశాలు ఉన్నాయి. హీరోయిన్స్ విషయమై త్వరలో క్లారిటీ వస్తుందేమో చూడాలి.

## అందానికే మరో అందం....



## పాన్ ఇండియా 'మట్కా'.. పుకార్లకు వరుణ్ చెక్




మెగా యంగ్ హీరో వరుణ్ తేజ్ తన కెరీర్ స్టార్టింగ్ నుంచి ప్రయోగాత్మక కథలను ఎంచుకుంటూ వెళ్తున్నారు. సినిమాలు ఫ్లాప్ అవుతున్నా.. స్టోరీ సెలక్షన్ లో తన ఛాయిస్ మాత్రం మార్చుకోవడం లేదు. అలాంటి ఓ డిఫరెంట్ కాన్సెప్ట్ తో తెరకెక్కిన ఆపరేషన్ వాలెంటైన్ చిత్రంతో మరికొద్ది రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఇప్పటికే రెండు సార్లు సాలిడ్ రిలీజ్ డేట్ మిస్ చేసుకున్న ఈ మూవీ.. మార్చి 1వ తేదీన రిలీజ్ కానుంది. మేకర్స్ చేస్తున్న ప్రమోషన్స్ తో ఆపరేషన్ వాలెంటైన్ మూవీపై మంచి బజ్ క్రియేట్ అయిన విషయం తెలిసిందే. కానీ ఇంతలో వరుణ్ నటిస్తున్న మరో మూవీ మట్కా ఆగిపోయిందని టాలీవుడ్ వర్గాల్లో వార్తలు వినిపించాయి. బడ్జెట్ ఎక్కువ అవుతుందని, అందుకే ఈ సినిమా ఆపేశారని వినిపించింది. దీంతో వరుణ్.. తన ఆపరేషన్ వాలెంటైన్ ప్రమోషన్స్ లో మట్కా మూవీపై స్పందించారు. "మట్కా మూవీకి సంబంధించి ఇప్పటికే 35 రోజులపాటు షూటింగ్ చేశాం. రామ్ తాళ్లూరి గారు నాకు సన్నిహితులు కావడంతో ఈ చిత్రానికి నిర్మాణ భాగస్వామిగా చేరారు. ఆపరేషన్ వాలెంటైన్ ప్రమోషన్స్ ముగించుకుని మళ్లీ మట్కా సినిమా షూటింగ్ లో పాల్గొంటాను. ఈ మూవీ బడ్జెట్ ఎక్కువ అవ్వలేదు, సినిమా ఆగిపోలేదు" అని వరుణ్ తేజ్ క్లారిటీ ఇచ్చారు. పాన్ ఇండియా లెవెల్ లో వరుణ్ తేజ తొలిసారి నటిస్తున్న ఈ మూవీని పలాస సినిమా దర్శకుడు కరుణ కుమార్ తెరకెక్కిస్తున్నారు. త్వరలోనే ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ కానుంది. 1958-1982 మధ్య జరిగిన కథతో సినిమా తెరకెక్కిస్తుండడంతో అప్పటి వాతావరణాన్ని క్రియేట్ చేయడానికి మేకర్స్ పెద్ద సెట్లు రూపొందించారు. అందులోనే కీలక సన్నివేశాలు చిత్రీకరించనున్నారు. ఈ సినిమాకు నలుగురు ఫైట్ మాస్టర్లు పనిచేస్తున్నారు. మరోవైపు, ఈ సినిమాలో వరుణ్ తేజ్ నాలుగు డిఫరెంట్ గెటప్స్ లో కనిపించనున్నారు. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ నోరా ఫతేహితోపాటు మీనాక్షి చౌదరీ ఫిమేల్ లీడ్స్ గా నటిస్తున్నారు.




## పుదీనాతో హెర్బల్ టీ తాగడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు!



ః హెర్బల్ ఫుడ్స్ లో పుదీనా బెస్ట్ ఫుడ్. ఇది నోటి దుర్వాసనను పోగొట్టడమే కాకుండా శరీరం యొక్క రోగనిరోధక శక్తిని పెంపొందించే యాంటీ-ఆక్సిడెంట్ ప్రయోజనాన్ని కలిగి ఉన్న ఆహారం. పుదీనాను టీ లేదా స్నాక్స్ కోసం అల్పాహారంగా తీసుకోవచ్చు. పిప్పరమింట్ టీ మరియు పిప్పరమింట్ ఆకులలో ఉండే సహజ సమ్మేళనాలు మీ ఆరోగ్యానికి అనేక విధాలుగా ప్రయోజనం చేకూరుస్తాయి. పిప్పరమింట్ టీపై పరిశోధన పరిమితంగా ఉన్నప్పటికీ, అనేక అధ్యయనాలు పిప్పరమెంటు నూనె మరియు పిప్పరమెంటు సారం యొక్క ప్రయోజనాలను వివరిస్తాయి. ఆ విధంగా మీరు పుదీనాతో చేసిన హెర్బల్ టీ తాగడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి మరింత తెలుసుకోవచ్చు ... అవసరమైనవి! చిన్న పుదీనా ఆకులు వేడి నీరు తేనె రెసిపీ! × ఒక గిన్నెలో కొద్దిగా పుదీనా ఆకులు వేయాలి. × అది మునిగిపోయేంత వరకు వేడినీరు పోయాలి. × ఐదు నిమిషాల తర్వాత వడకట్టి తాగాలి. × పిప్పరమెంటు టీ సహజంగా కెఫిన్ లేనిది కాబట్టి, మీరు దానిని రోజులో ఎప్పుడైనా త్రాగవచ్చు. ×భోజనానంతర ట్రీట్‌గా జీర్ణక్రియకు సహాయపడటానికి, మధ్యాహ్నం మీ శక్తిని పెంచడానికి లేదా మీరు విశ్రాంతి తీసుకోవడానికి పడుకునే ముందు దీన్ని ఆస్వాదించండి. గమనిక! పంచదారకు బదులు తేనెను స్వీటెనర్ కలిపి తాగడం మంచిది. విటమిన్ పోషకాలు! పుదీనాతో ఈ హెర్బల్ టీ తాగడం వల్ల శరీరానికి లభించే విటమిన్లు.., విటమిన్లు ం, ః, అ మరియు ఆ. లాభాలు! పుదీనా హెర్బల్ టీ తాగడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు,... 1. డైజెస్టివ్ అప్‌సెట్‌లను తగ్గించవచ్చు పిప్పరమెంటు గ్యాస్, ఉబ్బరం మరియు అజీర్ణం వంటి జీర్ణ లక్షణాల నుండి ఉపశమనం పొందవచ్చు. ప్రకోప ప్రేగు సిండ్రోమ్ (ఎఖా) ఉన్న 926 మంది వ్యక్తులలో కనీసం రెండు వారాల పాటు పిప్పరమెంటు నూనెతో చికిత్స చేయబడిన తొమ్మిది అధ్యయనాల సమీక్ష ప్రకారం, పిప్పరమెంటు ప్లేసిబో (4 విశ్వసనీయ మూలం) కంటే మెరుగైన లక్షణాల ఉపశమనాన్ని అందించింది. ఎఖా ఉన్న 72 మంది వ్యక్తులలో ఒక అధ్యయనంలో, పిప్పరమింట్ ఆయిల్ క్యాప్సూల్స్ నాలుగు వారాల తర్వాత ఎఖా లక్షణాలను 40% తగ్గించాయి, ప్లేసిబో (5 విశ్వసనీయ మూలం)తో పోలిస్తే 24.3% మాత్రమే. అదనంగా, దాదాపు 2,000 మంది పిల్లలలో 14 క్లినికల్ ట్రయల్స్ సమీక్షలో, పిప్పరమెంటు పొత్తికడుపు నొప్పి యొక్క ఫ్రీక్వెన్సీ, పొడవు మరియు తీవ్రతను తగ్గించింది (6 విశ్వసనీయ మూలం). ఇంకా, పిప్పరమింట్ ఆయిల్‌ను కలిగి ఉన్న క్యాప్సూల్స్ క్యాన్సర్‌కు కీమోథెరపీ చేయించుకుంటున్న 200 మంది వ్యక్తులపై జరిపిన ఒక అధ్యయనంలో వికారం మరియు వాంతులు సంభవించే సంభావ్యతను మరియు తీవ్రతను తగ్గించాయి (7విశ్వసనీయ సమాచారం). పిప్పరమింట్ టీ మరియు జీర్ణక్రియను ఏ అధ్యయనాలు పరిశీలించనప్పటికీ, టీ ఇలాంటి ప్రభావాలను కలిగి ఉండే అవకాశం ఉంది. చినీతీశ్రీట ఎటశ్రీతి ఆజీఎ 2022: ఇడ్లీని ఇలా తింటే ఆరోగ్యానికి ఎంత లాభమో తెలుసా... 2. టెన్షన్ తలనొప్పి మరియు మైగ్రేన్‌ల నుండి ఉపశమనం పొందవచ్చు పుదీనా కండరాల సడలింపు మరియు నొప్పి నివారిణిగా పనిచేస్తుంది కాబట్టి, ఇది కొన్ని రకాల తలనొప్పులను తగ్గిస్తుంది (2విశ్వసనీయ సమాచారం). పిప్పరమెంటు నూనెలోని మెంథాల్ రక్త ప్రవాహాన్ని పెంచుతుంది మరియు శీతలీకరణ అనుభూతిని అందిస్తుంది, బహుశా నొప్పిని తగ్గిస్తుంది. మైగ్రేన్‌తో బాధపడుతున్న 35 మంది వ్యక్తులలో ఒక యాదృచ్ఛిక క్లినికల్ అధ్యయనంలో, ప్లేసిబో ఆయిల్ పోలిస్తే, రెండు గంటల తర్వాత పిప్పరమెంటు నూనె నుదుటిపైన మరియు నుదిటికి ఇరువైపులా పూయడం వల్ల నొప్పి గణనీయంగా తగ్గింది. 41 మంది వ్యక్తులలో జరిపిన మరో అధ్యయనంలో, నుదుటిపైన పూసిన పిప్పరమెంటు నూనె 1,000 ఎఱ ఎసిటమినోఫెన్ (10 విశ్వసనీయ మూలం) వలె తలనొప్పికి ప్రభావవంతంగా ఉన్నట్లు కనుగొనబడింది.

పుదీనా టీ యొక్క సువాసన కండరాలను సడలించడం మరియు తలనొప్పి నొప్పిని మెరుగుపరచడంలో సహాయపడవచ్చు, ఈ ప్రభావాన్ని నిర్ధారించడానికి ఎటువంటి శాస్త్రీయ ఆధారాలు లేవు.

## భారత్‌లో ఏదీ తేలిక కాదు.. బస్సు, రైలు ఎక్కడానికి సైతం కష్టపడాల్సిందే



భారత క్రికెట్ చరిత్రలో యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్ సరికొత్త అధ్యాయాలు లిఖిస్తున్నాడు. 25 ఏండ్లు అయినా లేని ఈ కుర్రాడు సెంచరీల మీద సెంచరీలు కొట్టేస్తున్నాడు. రాజ్‌కోట్ టెస్టులో ఇంగ్లండ్‌పై విధ్వంసక డబుల్ సెంచరీ(214 నాటౌట్)తో దిగ్గజాల రికార్డులు బ్రేక్ చేశాడు. అతడి దూకుడు, నిలకడ, ఫుట్‌వర్క్ చూసి మాజీ క్రికెటర్లు ఫిదా అవుతున్నారు. టీమిండియాకు మరో సెహ్వాగ్‌దొరికేశాడంటూ యశస్వీని ఆకాశానికెత్తేస్తున్నారు. యశస్వీ మాత్రం ఆ పొగడ్తలకు పడిపోవడం లేదు.ఎందుకంటే.. అతడు జీవితంలో ఎన్నో ఒడిదొడుకులు చవిచూశాడు. చిన్నప్పటి నుంచి అన్నింటా పోటీని ఎదుర్కొని మరీ ఇక్కడి దాకా వచ్చాడు. ఐపీఎల్ ప్రదర్శనతో భారత జట్టులో చోటు దక్కించుకున్న యశస్వీ రాజ్‌కోట్ టెస్టు తర్వాత ఆసక్తికర విషయాలు వెల్లడించాడు.'భారత దేశంలో పుట్టిన మనం ప్రతి దశలో పోటీని ఎదుర్కొంటూనే ఉంటాం. కష్టపడితేగానీ ఏదీ దరిచేరదు. బస్సు ఎక్కాలన్నా, రైలు ఎక్కాలన్నా ఎంతో కష్టపడాల్సిందే. నేను కూడా అలా కష్టపడినవాడినే. అందుకనే ప్రతి ఇన్నింగ్స్ ఎంత ముఖ్యమే నాకు బాగా తెలుసు. కాబట్టే నేను ప్రాక్టీస్ సెషన్స్‌లో ఎక్కువా శ్రమిస్తా. ప్రతి ఇన్నింగ్స్ నాకు, జట్టుకు ఎంతో ముఖ్యమే. భారత జట్టు తరఫున దేశానికి ప్రాతినిధ్యం వహించడమనేది నాకు పెద్ద మోటివేషన్. అందుకే నేను క్రీజులో ఉన్న ప్రతిసారి వంద శాతం నా శక్తిని ఉపయోగిస్తా' అని యశస్వీ తెలిపాడు.మూడో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 10 పరుగులకే ఔటైన యశస్వీ.. రెండో ఇన్నింగ్స్‌లో తడాఖా చూపించాడు. ఇంగ్లండ్ బౌలింగ్ దళాన్ని ఉతికారేస్తూ సెంచరీ కొట్టాడు. అయితే.. మరికాసేపట్లో ఆట ముగుస్తుందనగా వెన్నునొప్పితో మూడో రోజు రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. నాలుగో రోజు క్రిజులోకి వచ్చిన యశస్వీ ఓ రేంజ్‌లో విరుచుకుపడ్డాడు. ప్రపంచంలోనే మేటి పేసర్ అండర్సన్(ఒనిటవతీబనీని) బౌలింగ్‌లో హ్యాట్రిక్ సిక్సర్లతో తన ఉద్దేశమేంటో చాటాడు. ఆ తర్వాత హర్ట్లే, రెహాన్ అహ్మద్‌ల ఓవర్లలోనూ దంచికొట్టి రెండో డబుల్ సెంచరీ సాధించాడు. దాంతో, 25 ఏండ్ల లోపు రెండు ద్విశతకాలు బాదిన మూడో ఆటగాడిగా యశస్వీ రికార్డు నెలకొల్పాడు.అంతేకాదు ఒకే సిరీస్‌లో 20 సిక్సర్లతో రోహిత్ శర్మ రికార్డును బ్రేక్ చేశాడు. ఈ యంగ్‌స్టర్ టెక్నిక్, టెంపరమెంట్ చూసిన మాజీలంతా భారత భావి తార అంటూ కితాబిస్తున్నారు. భీకర ఫామ్‌లో ఉన్న యశస్వీ ఇదే తరహాలో చెలరేగితే ఎన్నో రికార్డులు తన పేరిట రాసకోవడం ఖాయమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. నిరుడు వెస్టిండీస్ పర్యటన(చివబబి ఎనిటతివబ ఎనీబీతీ)లో టెస్టు అరంగేట్రం చేసిన యశస్వీ తొలి మ్యాచ్‌లోనే శతకం బాది ఔరా అనిపించాడు. ఇప్పటివరకూ 7 టెస్టులు ఆడిన ఈ ముంబైకర్ 71.75 సగటుతో 861 పరుగులు సాధించాడు. అందులో మూడు సెంచరీలు, రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

## భారత్-ఇంగ్లండ్ నాలుగో టెస్ట్.. స్టార్ బ్యాటర్ వచ్చేస్తున్నాడు..!

టీమిండియాకు గుడ్ న్యూస్. త్వరలో ఇంగ్లండ్‌తో జరుగనున్న నాలుగో టెస్ట్‌కు స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ అందుబాటులోకి రానున్నాడు. గాయం కారణంగా గత రెండు టెస్ట్‌లకు (రెండు, మూడు) దూరంగా ఉన్న రాహుల్ ప్రస్తుతం ఎన్‌సీఏలో ఉంటూ పూర్తి ఫిట్‌నెస్ సాధించాడని తెలుస్తుంది.మోకాళ్ల సమస్యతో బాధపడుతున్న రాహుల్ వైద్యుల పర్యవేక్షణలో ఉండి పూర్తిగా కోలుకున్నాడని సమాచారం.ఫిబ్రవరి 23 నుంచి ప్రారంభంకాబోయే నాలుగో టెస్ట్‌కు రాహుల్ అందుబాటులోకి వస్తాడని తెలుస్తుంది. ఇదే విషయాన్ని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ పరోక్షంగా ప్రస్తావించాడు. రాహుల్ ఫిట్‌నెస్‌పై అప్‌డేట్ అధికారికంగా వెల్లడి కావాల్సి ఉంది. రాహుల్ పూర్తి ఫిట్‌నెస్ సాధించి అందుబాటులోకి వస్తే గత రెండు మ్యాచ్‌ల్లో అతనికి ప్రత్యామ్నాయంగా టీమిండియాలో చోటు దక్కించుకున్న రజత్ పాటిదార్‌పై వేటు పడే అవకాశం ఉంది.పాటిదార్ గత రెండు మ్యాచ్‌ల్లో ఆశించిన స్థాయి ప్రభావం చూపించలేకపోయాడు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY BYAGAL SRINIVAS, PRINTED AT S.S. PRINTERS & FILE MAKERS, PUS ALAGALLY, JAWAHAR ROAD, Town & Dist.NIZAMABAD- 503001, TELANGANA STATE, PUBLISHED AT H.NO: 6-11-174/1, NAMDEVWADA, Town & Dist. NIZAMABAD, TELANGANA STATE - 503001.EDITOR: BYAGAL SRINIVAS.